విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 23, ఏప్రిల్ - 2024 4 పేజీలు

తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో నామినేషన్ సంతోషం :వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ వేశారు. ఈ మేరకు సోమవారం నెల్లూరులోని కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హరి నారాయణన్‌కి 2 సెట్లనామినేషన్ పత్రాలను అందించారు. వేమిరెడ్డి వెంట టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఉన్నారు.ఎలాంటి ఆడంబరాలు లేకుండా నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.నామినేషన్ అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూనెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీఅభ్యర్థిగానామినేషన్ వేయడంజరిగిందని, ప్రత్యక్ష ఎన్నికల్లో తొలిసారి నామినేషన్ వేయడం చాలా సంతోషంగాఉందన్నారు.ఇదినామినేషన్ కార్యక్రమం అనేకంటే నెల్లూరు జిల్లాఅభివృద్ధికి శంకుస్థాపన అనొచ్చని ఆయన వ్యాఖ్యానించారు. నెల్లూరు జిల్లా ప్రజలకు ఏ హామీలు అయితే ఇచ్చానోవాటినితప్పకుండానెరవేరుస్తానని స్పష్టం చేశారు.ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం పార్టీనేనని, ఇందులో ఎలాంటి సందేహం వద్దని అన్నారు. తాను క్లీన్ చిట్ అని,తన ప్రత్యర్థి ఛార్జిషీట్ అని తాను లోకల్ అనిగత కొన్ని సంవ

2

మాజీ మంత్రి నారాయణ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు సిటీ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. సతీమణి రమాదేవి, కుమార్తెలు సింధూర, శరణితో కలిసి రిటర్నింగ్ అధికారికి నామపత్రాలను సమర్పించారు. ముందుగా చింతారెడ్డిపాళెంలోని వారి నివాసంలో పూజలు నిర్వహించారు. తర్వాత సండే మార్కెట్ వద్ద నున్న సుబ్రమణ్యం స్వామి ఆలయానికి వెళ్లి సుబ్రమణ్యం స్వామికి, వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డిశ్రీనివాసులురెడ్డి, బిజేపి, జనసేన నేతలతో కలిసి నగరంలోని అలంకార్ సెంటర్ నుండి ఎస్పీ కార్యాలయం వరకూ టిడిపి కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి రిటర్నింగ్ అధికారి వికాశ్ మర్మత్ కునారాయణ నామినేషన్ పత్రాలను అందజేశారు. అలాగే నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి కూడా మరో సెట్ నామినేషనదాఖలు చేశారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం తాను ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేస్తున్నాను కాబట్టినెల్లూరు నగర నియోజకవర్గంలోని రెండు లక్షల 37 వేల మంది ప్రజల బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. తమ నామి నేషన్ పర్వానికి తరలివచ్చిన ప్రజానికానికి, ఉమ్మడి పార్టీల శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం వచ్చిన క్రమంలో సింహపురి నగరంలో పుట్టిపెరిగాను కాబట్టి సొంతూరు రుణం తీర్చుకునేలా బాధ్యతగా పనిచేస్తూ అభివృద్ధి, సంక్షే మమేలక్ష్యంగా

2

నామినేషన్ల కోలాహలం ..రాజకీయపార్టీ శ్రేణుల్లో కదనోత్సాహం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో నాలుగోరోజు సోమవారం పలురాజకీయపార్టీల అభ్యర్థులు కోలాహలంగా తమ నామినేషన్పత్రాలను దాఖలు చేశారు. జిల్లా వ్యాప్తంగా 30మంది అభ్యర్థులు 41సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.నెల్లూరు పార్లమెంటు స్థానానికి తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కొప్పాల రఘు ఒక సెట్ నామినేషన్ పత్రాలను నెల్లూరు పార్లమెంట్ రిట ర్నింగ్ అధికారి హరి నారాయణన్ కు అందజేశారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ సిపి అభ్యర్థులుగా బుర్రా మధు సూదన్ రావు, తాడికొండ రాంబాబు ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి విద్యా ధరికి అందజేశారు. ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఆనం రామనారాయణ రెడ్డి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మధు లతకు అందజేశారు. వైయస్సార్సీపి అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డి తరపున ఒక సెట్ నామినేషన్ దాఖలు అయింది. నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియో జకవర్గం నుంచి ఆదాల ప్రభాకర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మలోలకు అందించారు. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా పొంగూరు నారాయణ, పొంగూరు రమాదేవి, వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తరపున పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఒక సెట్టు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్అధికారి వికాస్కుఅందజేశారు. సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైయస్ఆర్సీపీ అభ్యర్థులుగా కాకాని గోవర్ధన్ రెడ్డి, కాకాని పూజిత చెరో రెండు సెట్లను,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పూలచంద్రశేఖర్, నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసుకు అందజేశారు.ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గంనుంచి తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా కాకర్ల సురేష్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిట ర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్ కు అందజేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఇతర పార్టీల అభ్యర్థులు కూడా తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకుఅందజేశారు.

సర్వేపల్లి ప్రజలకు రుణపడి ఉంటా

నామినేషన్ అనంతరం మీడియాతో మంత్రి కాకాని

విశాలాంధ్ర -ముత్తుకూరు: గతంలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో తనను సర్వేపల్లి శాసనసభ్యునిగా గెలిపించిన ప్రజలకు ఎంత రుణపడి ఉంటానని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలంలో ఆయన వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి ప్రజలు నన్ను రెండు పర్యాయాలు గెలిపించాలని ఒకసారి ప్రతిపక్ష నేతగా ఉండి ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన ఉండి పోరాటం జరిగిందన్నారు. రెండవ పర్యాయం గెలిపించినప్పుడు అధికారంలో ఉండి సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. సర్వేపల్లి ప్రజలు తను రెండు పర్యాయాలు ఆదరించారని, నియోజకవర్గంలో ఏమైనా పెండింగ్‌లో ఉన్న పనులుంటే వాటిని పూర్తి చేయాలంటే రానున్న ఎన్నికల్లో మూడవ పర్యం తనను ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈ పర్యాయం కూడా తాను నామినేషన్ వేశానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గం నుండి 50 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ఆయన తెలిపారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా మంత్రి తన అనుచరులతో వచ్చి నామినేషన్ వేసి వెళ్లారు.ఈ కార్యక్రమంలో పొదలకూరు, మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు, తోటపల్లి గూడూరు మండలాలలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే బీసీలకు సామాజిక న్యాయం

జయహో బీసీ సమర శంఖారావంలో వక్తల ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :టీడీపీ హయాంలోనే బీసీలకు సామాజిక న్యాయం జరిగిందని జయహో బీసీ సమర శంఖారావంలో వక్తల ఉద్ఘాటించారు. విడవలూరు మండల జయహెూ బీసీ సమావేశంలో బహుజనుల సమర శంఖారావం సభ నిర్వహించారు. టీడీపీ నేతలు డాక్టర్ అర్జున్ రెడ్డి,సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే, నందమూరి తారక రామారావు చిత్ర పటాలకు నివాళులుఅర్పించారు. బీసీల ఆత్మగౌరవం కోసం రాజ్యాధికారం అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. బిసిల హక్కులు,కాపాడి సామాజిక న్యాయం అందించిన మహానుభావుడు అన్న నందమూరితారక రామారావు అని కొనియాడారు. సగభాగం బిసిలకు దక్కాలి అనేది తెలుగుదేశంపార్టీ విధానం అన్నారు. అందుకే గత ప్రభుత్వంలో బిసిల సంక్షేమం అభివృద్ధికోసం లక్షాయాభై వేల కోట్లు చంద్రబాబు ఖర్చుచేశారని తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు,ఆదరణ పథకం ద్వారా కులవృత్తులకు పరికరాలు అందించిఆదుకున్నారు.బీసీ విద్యార్థులకు విదేశీ విద్యా పథకం ఏర్పాటు చేశారు బీసీ సబ్ ప్లాన్ తీసుకువచ్చి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేశారు అని తెలిపారు. నేడు జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇవి అన్నీ కూడా పక్కదోవ పట్టించారు బీసీ కార్పొరేషన్

ఇచ్చామని చెప్పే జగన్ ఇంత వరకు ఒక్కరూపాయి కూడా నిధులు ఎందుకు కేటాయించలేకపోయారు. కార్పొరేషన్ల పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టాడు జగన్ అనిబీసీ యువత ఉపాధి విద్యా ఉద్యోగ అవకాశాలు రావాలంటే తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు.బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు కావాలి అంటే టిడిపి ప్రభుత్వం రావాలి. 5 ఏళ్లకే పించెన్ కావాలంటే, స్థానికసంస్థలలో రిజర్వేషన్లు అమలు చేయాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. కోవూరులో వేమీరెడ్డిప్రశాంతిరెడ్డి,నెల్లూరుపార్లమెంట్ అభ్యర్థివేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలవాలన్నారు. బీసీలు తెలుగుదేశం పార్టీక "ఓట్లువేసి" గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విడవలూరు మండల తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

అభ్యర్థుల గెలుపునకు సీపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య పిలుపు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :పట్టణంలో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి గౌస్ మొద్దీన్ సోమవారం నామినేషన్ కార్యక్రమం జరిగింది. స్థానిక కాంగ్రెస్ కార్యాలయం నుండి ఇండియా కూటమితో అంబేద్కర్ బొమ్మ సెంటర్ మీదుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. పొట్టి శ్రీరాముల బొమ్మ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగజీవన్ రావ్ నా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో గాని కందుకూరులో గాని అభివృద్ధి జరగాలంటే ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ మొహిద్దీన్ ఎంపీ అభ్యర్థి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కొప్పుల రాజును గెలిపించాలని ఆయన కోరారు. జగన్ పాలనలో అభివృద్ధి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని వాటిని సరిచేయాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. గౌస్ మొహిద్దీన్ కందుకూరు వాసి అని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటాడని మిగిలిన వారు నాన్ లోకల్ అని గెలిస్తే ప్రజలకి కనిపించకుండా వాళ్ల వ్యాపారాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లడం జరుగుతుందని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే గౌస్ మొహిద్దీన్ గెలిపించుకుంటే కందుకూరిని అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన అన్నారు.

మాజీ మంత్రి నారాయణ నామినేషన్ దాఖలు

(మొదటి పేజీ తరువాయి)

ముందుకెళ్తానని తెలియజేశారు. గతంలో తాను ప్రత్యక్షంగా పోటీచేయకున్నప్పటికీ తెలుగు దేశంపార్టీకి చేసిన సేవకుగుర్తింపుగా నారాచంద్రబాబునాయుడు ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కిందన్నారు.నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన నేను సొంతూరికి మంచి చేయాలని ఎంతో చేశానని చెప్పారు. నెల్లూరును సైతం డెవలప్‌మెంట్ చేశామని తెలియజేశారు. 2014 నుంచి 2019 వరకు జరిగిన పనులు బేరీజు వేసుకుంటే నిజానిజాలు తెలుస్తాయన్నారు. 2024లో ఖచ్చితంగా అధికారంలోకి రానున్న టీడీపీ ప్రభుత్వంలో ప్రజారంజక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఆగిన పనులన్నీంటితో పాటు రాజధాని నిర్మాణం పూర్తి చేసేదిశగా ముందుకెళ్తున్నారు. నెల్లూరును భారతదేశంలోనే మోడల్ సిటీగా మారుస్తామని నారాయణ మాటిచ్చారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని రెండు లక్షల 37 వేల మంది ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు బాధ్యతగా పని చేస్తానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో నామినేషన్ సంతోషం :వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

త్సరాలుగా ఈ జిల్లాలోఅనేక ప్రజా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికే పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎంపీగా గెలిస్తే పార్లమెంట్‌లో జిల్లా ప్రయోజనాలు కాపాడేందుకు తప్పకుండా కృషి చేస్తానని అన్నారు.ప్రజలందరికీ ఒకటే విన్న పమని, ఎంపీగాతనను,ఎమ్మెల్యేలుగా కూటమిఅభ్యర్థులందరినీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. అత్యంత నిరాడంబరంగా నామినేషన్ వేసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముస్లింలకు ఎంత ప్రాధాన్యత ఇస్తారు అనేదానికి తానే ఒక ఉదాహరణ అని గుర్తు చేశారు. వైసీపీ ఎంపీఅభ్యర్థి విజయసాయిరెడ్డి చుట్టం చూపుగా జిల్లాకు వచ్చారని విమర్శించారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిమాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలోతానుభాగం కావడం సంతోషంగా ఉందన్నారు. రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు విపిఆర్ అంటే ఏంటో తెలుసన్నారు.ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.

టౌన్ ఫస్ట్ సాధించిన ఎండ్లూరి చరణ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :యస్ యస్ సి పరీక్షా ఫలితాలలో కందుకూరు శ్రీ చైతన్య హైస్కూలు టౌన్ ఫస్ట్ కోటారెడ్డి నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య హైస్కూలు, కందుకూరు నేడు ప్రకటించిన యస్ యస్ సి పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య హైస్కూలు నందు చదువుచున్న విద్యార్థి ఎండ్లూరి చరణ్ 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి స్టేట్ 4వ ర్యాంకు, కందుకూరు టౌన్ ఫస్ట్ గా నిలిచాడు. పరీక్షకు హాజరైన మొత్తం విద్యార్థులు 100 మంది, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 100 మంది. మా విద్యా సంస్థలో 590 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు = 2, 580 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు=15 మంది, 570 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు = 26 మంది, 560 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు = 42 మంది, 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు = 49 మంది మరియు 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు = 83 మంది. తెలుగులో 100/100 మార్కులు పొందిన వారు =4, హిందీ లో 98 మార్కులు పొందిన వారు=3, ఇంగ్లీషు లో 100/100 మార్కులు పొందిన వారు=3, మ్యాథ్స్ లో 100/100 మార్కులు పొందిన వారు = 18, సైన్సు లో 100/100 మార్కులు పొందిన వారు= 2 మరియు సోషల్ లో 100/100 మార్కులు పొందిన వారు = 11వీరిని స్కూల్ యాజమాన్యం అభినందించారు .

ఆనం నామినేషన్‌కు తరలిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర -మర్రిపాడు :ఆత్మ కూరు టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి నామినేషన్ కు సోమవారం మర్రిపాడు మండలం నుండి పలు వాహనాల్లో టీడీపీ నాయ కులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలి వెళ్లారు.మర్రిపాడులో టీడీపీ నాయకులు గంగినేని శ్రీనివాసులు నాయుడు, ముప్పాళ వెంకట్ చౌదరి, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం నామినేషన్ కి టీడీపీ కార్య కర్తలు, అభిమానులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ట ప్రాంత ఆశాజ్యోతి ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి సహకరించి నియోజకవర్గ అభివృద్ధికి పురుడు పోసిన వ్యక్తి మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అని అన్నారు. అలాగే ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలుపొందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆనం గెలుపుకు ఇక తిరుగు లేదని అందుకు నిదర్శనం అధిక సంఖ్యలో నామినేషన్ కు తరలిన జనమే అని, నియోజకవర్గాభివృద్ధి ఆనం తోనే సాధ్యమని చెప్పారు.ఈ కార్యక్రమం లో మర్రిపాడు సర్పంచ్ షేక్.బిబి జాన్,మాజీ సర్పంచ్ మానం వెంకటేశ్వర్లు,మాజీ కో ఆప్షన్ సభ్యులు పఠాన్ మస్తాన్ , నాయకులు మాలపాటి వెంకటేశ్వర్లు, సుబ్బానాయుడు, ప్రసాద్,జనసేన నాయకులు చిన్నా, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటిన కేజీబీవి విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో నెల్లూరు జిల్లా కస్తూరి బాలిక విద్యాల యాల విద్యార్థులు సత్తా చాటారు. జిల్లాలో 12 కేజీబీవీ లో 437 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కాగా 401 మంది విద్యార్థులు 91.78 % ఉత్తీర్ణత సాధించాయి. ఇందులో కేజీబీవీ కలి గిరి విద్యార్థిని వి.ప్రణీత (571) మార్కులతో ప్రథమ స్థానం లో నిలిచింది. ద్వితీయ స్థానంలో పి. సాయి పూర్ణిమ (562) కేజీబీవీ కొండాపురం పి. మహాలక్ష్మి (562)కేజీబీవీ నందిపాడు, తృతీయ స్థానంలో జి. ప్రతిష్ఠ (556) కేజీబీవీ లింగసముద్రం సాధించారు. 500కు పైగా63 మందివిద్యార్థులు మార్కులు కైవసంచేసుకున్నారు.ఫలితాలలోఉత్తమప్రతిభకనబరిచిన విద్యార్థిని

విద్యార్థులనుసమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ఉషారాణి జిసిడిఓమమత అభినందించారు.

గానుగ పెంటలో వైసిపి నాయకులు ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-కొండాపురం : మండలంలోని గానుగ పెంట పంచాయతీ పరిధిలో వైసిపి నాయకులు దాసరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి గా చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. అలాగే మీ ఇంట్లో మంచి జరిగుంటే ఓటు వేయమని ధైర్యం గా అడిగిన సిఎం జగనన్న ఒక్కడే.. సంక్షేమ ప్రభుత్వం కొనసాగా లంటే మే 13 న జరగనున్న ఎన్నికల్లో మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా, విజయసాయి రెడ్డిఎంపీ గా రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బంక మాల్యాద్రి సర్పంచ్ మంచాల మల్లికార్జున పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలి..మాలకొండా రెడ్డి

విశాలాంధ్ర-జలదంకి :ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్య సించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని లోక్ ఆదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం జలదంకి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో,క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఎదగాలని కోరారు. ముఖ్యంగా విద్యాహక్కు చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం పై అవగాహన పెంచుకొని ఎదగాలన్నారు. సామాజిక పరిసరాలను అవగాహన పెంచుకొని సామాజిక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. కొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వేసవికాలం సెలవుల్లో గ్రంథాలయాలు సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

10 ఫలితాలలో కందుకూరు విద్యార్థుల విజయ కేతనం

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : పట్టణంలోని,పామూరు రోడ్ నందు బి.ఆర్ .ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూలు విద్యార్థులు సోమ వారం వెలువడిన యస్ యస్ సి పరీక్షా ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరెన్నో సాధిస్తామనీ, విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేర్చడంలో మా వంతు కృషి చేస్తామని విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. టాప్ మార్కులు సాధించిన మా విద్యార్థులుఎన్ సాయి చరణి – 595/600 వై దీపిక షైలీ – 593 యు వెరోనిక – లి593 అంతే కాకుండా... 550 పైగా మార్కులుసాధించిన విద్యార్థులు (90), 500 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు (161).ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపకులను ప్రత్యేకంగా విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, పాఠశాల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు,కాలేజ్ డైరెక్టర్ బి.నరేంద్ర బాబు, తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలలో 590 మార్కులతో సత్తా చాటిన లక్ష్మీ తేజశ్రీ

విశాలాంధ్ర -జలదంకి: సోమవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి వి. లక్ష్మి తేజశ్రీ 590 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమస్థానంలో ఉత్తీర్ణత పొంది సత్తా చాటారు.జలదంకి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 327 మంది పరీక్షలు రాయగా 284 మంది ఉత్తీర్ణత సాధించి,86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. మండల స్థాయిలో 58 మంది విద్యార్థినీ విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారు.

24 గంటలు గడచినా మద్యం నిందితులపై చర్యలు ఏవి?

మండిపడ్డ తెలుగుదేశం పార్టీ నాయకులు

విశాలాంధ్ర - కావలి : రేషన్ డీలర్ కు అడ్డాగా సచివాలయం మారిపోయిందని, ప్రజలకు సేవలు అందించాల్సిన సచివాలయాల్లో మద్యం, రేషన్ బియ్యం నిల్వ చేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. సచివాలయం లో మద్యం దాచి అడ్డంగా దొరికిపోయిన వైసీపీ నేతల తీరును విమర్శిస్తూ కావలి టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు చావల రామకృష్ణ, మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలన్నీ అధికార పార్టీ చేసి, బురద మాత్రం ప్రతి పక్షం పై చల్లుతుందన్నారు. సివిజల్ లో మేము ఫిర్యాదు చేస్తే, అధికారులు వచ్చి తనిఖీలు చేసి మద్యం, రేషన్ బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సచివాలయ అడ్మిన్ వద్ద ఉండవలసిన తాళాలు రేషన్ డీలర్ వద్ద ఎలా ఉంటాయని ప్రశ్నించారు. 24 గంటలు గడిచినా అధికారులు ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మద్యం పై నేర చరిత్ర ఎవరికి ఉందో కావలి ప్రజలందరికి తెలుసన్నారు. సచివాలయంలో బియ్యాన్ని, మద్యాన్ని దాచిన ఘనత ఎమ్మెల్యే కే దక్కుతుందన్నారు. సచివాలయం ఉద్యోగులకు ఏమి చర్యలు తీసుకున్నారో అధికారులు వెంటనే తెలపాలన్నారు. దేవరకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ కావలి సంపద దోచుకున్న ఎమ్మెల్యే లు గతంలో లేరని, ప్రస్తుత ఎమ్మెల్యే కు దోచుకోవడమే పని అయిపోయిందన్నారు.. 2019 లో ఎమ్మెల్యే అయిన దగ్గర నుండి జనాలకు పట్టపగలు చుక్కలు చూపిస్తున్నాడన్నారు. ఇసుక, గ్రావెల్ తోలకాలతో కోట్లు గడించారని తెలిపారు. తన కాలేజీకి కుడి, ఎడమ వైపు ఇసుక డంపింగ్ చేశాడని, ఇసుక కల్తీ చేసి అమ్ముకున్నాడని తెలిపారు. గతంలో అధికారంలో లేనని, అభివృద్ధి చేయలేనని డ్రామాలు ఆడారని విమర్శించారు. ఇప్పుడు అధికారం లో ఉన్నది నీ ప్రభుత్వం కాదా? ఎమ్మెల్యే నువ్వు కాదా? మరి ఎందుకు అభివృద్ధి చేయడం లేదన్నారు. తుమ్మలపెంట రోడ్డు, పెద్ద పవని ఫ్లై ఓవర్ ఎందుకు పూర్తి చేయడం లేదన్నారు. ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడాలా? అని ప్రశ్నించారు. సుందరంగా తీర్చిదిద్దుతానన్న బెంగుళూరు రోడ్డులు ఎక్కడ? అని ప్రశ్నించారు. టీడీపీ నాయకులు మలిశెట్టి ఇంటి పై దాడి చేసి, అతని పై అట్రాసిటీ కేసు పెట్టింది, విలేఖర్ల పై దాడులు చేసింది నీవు కాదా? ప్రజలు ఓటేసింది నీతో కొట్టించుకొని కేసులు పెట్టించుకోవడానికా? అని ప్రశ్నించారు. గుంజి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ వాళ్ళే సచివాలయంలో రేషన్ బియ్యం పెట్టి, మద్యం పెట్టి టీడీపీ పై నిందలు వేస్తున్నారని, నిజం గడప దాటేలోపు అబద్ధం ఊరు చుట్టి వచ్చిన చందంగా ఉందన్నారు.అనపగుంట సుందరీకరణ ఎక్కడ జరుగుతున్నాయన్నారు. ఈ ఐదేళ్లలో రౌడీ యిజం, దందాలు తప్ప ఏముందన్నారు. ప్రజలను ఓటు అడగవచ్చా అని ఒక సారి ఆత్మ విమర్శ చేసుకోవాలని తెలిపారు. వల్లేరి వెంకట కిరణ్ మాట్లాడుతూ అన్నవరం క్వారీలో అనుమతులతో వ్యాపారం చేశారని, భూకబ్జాలు ఎక్కడా చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలా శ్రీనివాసులు, కనక కిరీటి రామకృష్ణ, సాదు శ్రీధర్, ఆంధ్ర శ్రీనివాసులు రెడ్డి, తదితరులుపాల్గొన్నారు..

టిడిపి నుండి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని పైనా పురంకు చెందిన సుమారు 200 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలో చేరారు. నెల్లూరులోని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో ఆయన చేత కండువాలు కప్పించుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి ఖాళీ అవుతుందని ఆయన తెలిపారు. సర్వేపల్లి లో అభ్యర్థులు ఎవరు పోటీ చేసేందుకు ముందుకు రాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని టిడిపి అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో పని చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి టిడిపిలోని వారంతా వైసీపీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు నెల్లూరు శివప్రసాద్, పైనాపురం ఎంపిటిసి సభ్యులు శివ, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

కాకర్ల నామినేషన్‌కు భారీగా తరలిన పసుపుదళం

విశాలాంధ్ర-కొండాపురం : మండలంలోని ఆదిమూర్తి పురం గానుగపెంట గ్రామం లో మండల మాజీ తెలుగుయువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాస రావు కిలారి నరేంద్ర ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్య అభ్యర్థి కాకర్ల సురేష్ నామినేషన్ కార్యక్రమానికి ఆదిమూర్తిపురం గ్రామం నుంచి భారీగా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు.తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాయకులు అయితే నారాయణ, మాజీ సర్పంచ్ ఏడుకొండలు, పోలినేని మాల్యాద్రి, పాటిబండ్ల వేణు, తలపనేని నరసపనాయుడు, ఒంగోలు శేషగిరి, కొల్లా రామకృష్ణ ఐతా వెంకటేశ్వర్లు, అశోక్, ప్రసాద్,పాటిబండ్ల చినమాల కొండయ్య, రాయిపాటి బ్రమ్మానందం మంచాల మన్మధ, భారీ స్థాయి లోయువత,కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.ఇంత భారీగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి నా మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలియచేశారు.

వైసీపీ జిల్లా సెక్రటరీగా సయ్యద్ ఖాజా రహంతుల్లా

విశాలాంధ్ర- జలదంకి : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైసీపీ కార్యదర్శిగా జలదంకి మండల నేత సయ్యద్ ఖాజా రహంతుల్లా నియమితు ల య్యారు. 2004వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ నాయకులు, స్వర్గీయ మాజీ మంత్రి కలికి యానాదిరెడ్డి ఆశీస్సులతో జలదంకి మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా పనిచేసారు. విజేత జూనియర్,డిగ్రీ కళాశాలను జలదంకిలో ప్రారంభించి,గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆసరాగా నిలిచారు. 2014 లో జలదంకి మండల ప్రజాపరిషత్ కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికై,తన వంతు ప్రజలకు సేవలు అందించారు. వైఎస్ఆర్‌సీపీ జిల్లా కార్యదర్శిగా ఖాజా రహంతుల్లా ను నియమిస్తూ రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా విశాలాంధ్ర ప్రతినిధితో సోమవారం ఖాజారహంతుల్లా మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని ఇచ్చిన సీఎంకు,రీజినల్ కో ఆర్డినేటర్ విజయ సాయి రెడ్డి,జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,ఉదయగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి. చంద్రశేఖర్‌రెడ్డి, యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి, జలదంకి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి,నాయకులు ఇస్కా మదన్మోహన్ రెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మలకు ధన్యవాదాలు తెలిపారు.

ఆనం నామినేషన్‌లో చెన్ను తిరుపాలు రెడ్డి



విశాలాంధ్ర-రాపూరు : ఆత్మకూరులో టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి నామినేషన్ పర్వంలో టీడీపీ ప్రముఖులు పాల్గొన్నారు. పెంచలకోన దేవస్థాన పాలకవర్గ మాజీ చెర్మన్ చెన్ను తిరు పాల్ రెడ్డితో ఎన్ వి రమణారెడ్డి, సూర్య ప్రకాష్, ఎం ఎంటి మధు రెడ్డి, పెంచల్ రెడ్డి సమ యం ప్రసాదు సంజీవరెడ్డి, తుమాయి సర్పంచ్ మోహన్, కన్నయ్య, భోజనపల్లి స ర్పంచ్ నాగభూషణం రెడ్డి,నాయకులు నామినేషన్ కార్యక్ర మంలో ఉత్సాహంగా పాల్గొన్నారు

నిడారంబంగా రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నామినేషన్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : నామినేషన్ వేసేందుకు వెళ్లే ముందుగా వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు నగరంలోని మూలపేట శివాలయంలో ఆ పరమశివుడుకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ దేవదేవుని శుభ ఆశీస్సులు కుటుంబసభ్యులు శ్రేయోభిలాషులు, సన్నిహితులు, పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ ఆశీస్సులతో హంగు ఆర్భాటాలకు దూరంగా నామినేషన్ దాఖలు చేసిన వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఉదయం 11.30-12.00 గంటల మధ్య రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు నామినేషన్ వేయడం జరిగింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా వారి నివాసం కోలాహలంగా మారింది నామినేషన్ వేసిన అనంతరం వెలుపలికి వచ్చిన వైస్సార్సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు పెద్ద ఎత్తున జయహో ఆదాల, విజయహో ఆదాల, జిందాబాద్ ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వం, కాబోయే ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్ రెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించారు నామినేషన్ వేసిన అనంతరం వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కలుసుకునేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన కార్యాలయం చేరుకున్నారు నామినేషన్ సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసి తనకు ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా రూరల్ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

వైసీపీ మండల నాయకులతో పాపకన్ను ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు లోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో మం డల ప్రముఖులు వైఎస్ఆర్ సిపి సీని యర్ నేత ఎఎంసి మాజీ చెర్మన్ పా పకన్ను మధు సూదన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో మండల వైసిపి అధ్య క్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి,జెసి ఎస్ ఇంచార్జ్ దందొలు లక్ష్మీనారా యణ రెడ్డి, వ్యవసాయసలహామండలి చెర్మన్, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలక వర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి సమావేశం నిర్వహించారు. ఆ ద్వారంలో మండల నాయకులతో ఈ నెల 25 వ తేదీ బుధవారం నేదురుమల్లి రాంకుమా ర్ రెడ్డి నామినేషన్‌కు జనాన్ని తరలించే విషయంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బత్తినపట్లాభిరెడ్డి, మాదమల పిచ్చి రెడ్డి, మేడా సునీల్ కుమార్ రెడ్డి, ఏటూరి మోరళీ మోహన్ రెడ్డి, కేతు సుబ్బారెడ్డి, గోళ్ల కొండయ్య, ఎంపి టిసి బుజ్జిరెడ్డి, సత్తు పెంచలయ్య, ఏపూరు రమణారెడ్డి, కోటూరుపాడు ఏటూరి రమణారెడ్డి, పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టెన్త్‌లో సత్తా చాటిన అభ్యుదయ

విశాలాంధ్ర-గుడ్లూరు :గుడ్లూరులోని అభ్యుదయ స్కూల్‌కు చెందిన విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. పదవ తరగతిలో మొత్తం 36 మంది విద్యార్థులకు గాను 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 500 పైగా 9 మంది విద్యార్థులు మార్కులుసాధించారు. పి గిరీష్ కుమార్ విద్యార్థి 600కు 586 మార్కులతో, గుడ్లూరు మండలం ఫస్ట్ అభ్యుద య స్కూల్ సాధించారు. పదో తరగతి ఫలితాల్లో అభ్యుదయ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాల సాధించడంతో ఎంఈఓ లు హర్ష వ్యక్తం చేశారు. అభ్యుదయ హెచ్ఎం కలగారెడ్డి, అజయ్ బాబు, ఏసుబాబు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

రత్నం, శ్రీ చైతన్య,దేవ్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-ముత్తుకూరు :మండలంలోని ప్రైవేటు పాఠశాలలైన రత్నం, దేవ్ దేవ్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. గత నెలలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలు సోమవారం ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ పాఠశాలలైన బ్రహ్మదేవు 82.3శాతం, మునునూరు వారి పాలెం ఉన్నత పాఠశాలలో 90.4%, డఉన్నత పాఠశాలలో 70.8%, ముత్తుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 62.3%, కృష్ణపట్నం ఉన్నత పాఠశాల 65.3, ఈపూరు వెంకన్నపాలెం ఉన్నత పాఠశాలలో 66.6%, ఉత్తీర్ణత సాధించగా ప్రైవేట్ రంగంలో రత్నం పిడతపోలు ఉన్నత పాఠశాల నూరు శాతం, ముత్తుకూరు శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల 100%, ఏపీ జెన్కో దేవ్ ఉన్నత పాఠశాల 100%, ముత్తుకూరు వివిఆర్ ఉన్నత పాఠశాల 95.5%, సివిఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 98.2%, ఉత్తీర్ణత సాధించారు. జంతువులని దేవ్ ఉన్నత పాఠశాలలో కు చెందిన షేక్ హుశాంత్ 593 మార్కులు సాధించి మండల ఫస్ట్ లో నిలిచాడు. మండల విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో వివరాలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేస్తామని ఆదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు కార్మికులు ప్రతిజ్ఞ చేశారు సోమవారం ప్రపంచ ఎర్త్ డే సందర్భంగా ఈ హెచ్ ఎస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పోర్టులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని పోర్టులో పర్యావరణ పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. మొదటిసారి 1970 ఏప్రిల్ 22న ఎర్త్ డే నిర్వహించారు. ప్రతి ఒక్కరు పర్యావరణం పరిరక్షణ తోనే భూమి మనుగడ ఉంటుందని తెలిపారు 2024 థీమ్‌గా ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్ అనే అంశంపై పలువురు ప్రసంగించారు.ప్లాస్టిక్ వాడకుండా భూమిలో కలిసిపోయే వాటిని వినియోగించాలి. మనమందరం భూమిని సురక్షితంగా ఉంచు దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు మాకు బలవంతంగా కండువాలు వేశారు

విశాలాంధ్ర -వలేటివారిపాలెం:వలేటివారిపాలెం వైసిపి నాయకులు బలవంతంగా పార్టీ కండవాలు వేశారు. దేవాలయం దగ్గర కూర్చుని ఉన్నాం. ఆ సమయంలో వైసీపీ అభ్యర్థి మా గ్రామంలోకి వచ్చారు. స్థానిక నాయకుడు మమ్మల్ని లేచి నిలబడమని చెప్పి హడావుడిగా కండువాలు కప్పి ఫోటోలు తీశారు. అక్కడ వైసిపికి చెందిన పదిమంది మహిళలతో పాటు మాకు కండవాలు వేశారు. అప్పుడే ప్రశ్నించగా రెండు నిమిషాలు మౌనంగా ఉండండి నాకు పరువు పోద్ది అంటూ వైసీపీ నాయకులు ప్రాదేయపడ్డారు. అయితే కొన్ని పత్రికల్లో వార్తలు రావడం బాధాకరంగా ఉందన్నారు. మేము ఎప్పటికీ టిడిపిని వీడే ప్రసక్తే లేదని వారు పేర్కొన్నారు. పార్టీ మారినట్లు ప్రచారం చేసుకోవడం మంచి పద్ధతి కాదంటూ పలువురు టిడిపి పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. బత్తుల సుబ్బారావు (వైస్ ప్రెసిడెంట్), బత్తుల సుబ్బారావు, చలా హనుమంతురావు, కందునూల వెంకటశ్వర్లు, బాలయ్య, ఇర్ల మాలకొండయ్య, రాము, బత్తుల రవీంద్ర, ఒర్సు బాబు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బత్తుల అంజయ్య, అనిల్, కందునూల బాబు,శ్రీను, తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

మాగుంట విజయరెడ్డి సంతాప సభ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మాగుంట సుబ్బరామిరెడ్డి స్పాస్టిక్స్ సెంటర్ భవన దాత మాగుంట సుబ్బరామిరెడ్డి పార్వతమ్మ కుమారుడు మాగుంట విజయ రెడ్డి అకాల మరణం చెందారు. అందుకు చింతిస్తూ వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని కోరుకుంటు స్పాస్టిక్స్ సెంటర్లో సంతాపసభ నిర్వహించారు.ఈ నాటికి సహాయ సహకారాలను అందిస్తున్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈకార్య క్రమం లో ఎంసీ మెంబర్ అడ్మిజర్ దాసరి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ పి. మస్తా నయ్య, ప్రిన్సిపాల్ పి.గురునాథరావు, కొ-కన్వీనర్ ఎన్.బల రామయ్య నాయుడు, మోర్కు కన్వీనర్ ఏ.సాయిరాం, పేరెంట్స్, పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియామకంపై ధన్యవాదాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నాపై నమ్మకం ఉంచి వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ అధినేతజగన్మోహన్ రెడ్డికి కార్పొరేటర్ కర్తం ప్రతాపరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. విజయసాయి రెడ్డిని, వైసిపీజిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని,నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్‌ని స్వయంగా కలసి ధన్యవాదాలు తెలియజేశారు.

జయం మనదే భారీ ర్యాలీ..కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి : వింజమూరు మండల పరిధిలోని బొమ్మరాజు చెరువు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీతో తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ భారీ ర్యాలీతో ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రసన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని అక్కడి నుంచి తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు చేరుకొని అక్కడ నుంచి భారీ ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ఈ ర్యాలీలోకాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల సునీల్ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పాల్గొన్నారు. సురేష్ కు ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ప్రచార రథాలతో హోరెత్తిచ్చుకుంటూ వేడుకల మధ్య ర్యాలీ నిర్వహించారు. జై టీడీపీ...జై చంద్ర బాబు నాయుడు... జై లోకేష్ బాబు... జై కాకర్ల సురేష్ అంటూ నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ ప్రచారరథంపై ప్రజలకి అభివాదం చేస్తూ వెళ్లారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటును...సైకిల్ గుర్తుపై ఓటేసి...నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు.

మడమనూరు స్కూల్‌లో పది పరీక్షల్లో 80 శాతం ఫలితాలు

మడమనూరు స్కూల్ ఫస్ట్ కటికాల వర్షిక..588
కె.సాయి సాత్విక.552, కే.శ్రీవల్లి..515

విశాలాంధ్ర-మనుబోలు: మండలంలోని మడమనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈ ఏడాది టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను మండల స్థాయి ర్యాంకులను సాధించింది. ఈ స్కూలుకు చెందిన కటికాల వర్షిక 588 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. ఈ పాఠశాల80 శాతంఉత్తీర్ణత సాధించింది. మొత్తం 48మంది పరీక్షలు రాయిగా 38మంది పాస్ అయినట్లు హెచ్ ఎం రాధాకృష్ణ తెలిపారు. మండల స్థాయి ర్యాంకు సాధించిన కటికాల వర్షికను హెచ్‌ఎం రాధాకృష్ణ అభినందించారు.

టెన్త్‌లో సత్తా చాటిన ఆదాని విద్యామందిర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ముతుకూరు ఆర్ అండ్ ఆర్ కాలనీ కాలనీ లోని ఆదాని విద్యా మందిర్ కు చెందిన విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. పదవ తరగతిలో మొత్తం 56 మంది విద్యార్థులకు గాను 55 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ స్థానంలో 53 మంది ఇద్దరు ద్వితీయ స్థానం పొందారు. అల్లు జాహ్నవి విద్యార్థి 600కు 575 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానం సాధించింది. పదో తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాల సాధించడంతో పోర్ట్ సీఈవో జిజె రావు కార్పొరేట్ అఫైర్స్ హెడ్ వేణుగోపాల్,రాజేష్ రంజన్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, హర్షం వ్యక్తం చేశారు.

రత్నమ్మకు పదవీ విరమణ సన్మానం

విశాలాంధ్ర - మనుబోలు : స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోషల్ స్టడీస్ టీచరుగా పనిచేస్తున్న కొండా వెంకటరత్నమ్మ ఈ నెలాఖరుకు ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ 40 సంవత్సరాలు సర్వీస్ని ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహించిన ఘనత రత్నమ్మ మేడంది అని కొనియాడారు విధులు పట్ల అంకితభావం దానగుణం కలిగి ఉన్న వీరు భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆశించారు. ఈ కార్యక్రమం హెచ్‌ఎం డేవిడ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ కో ఆప్షన్ మెంబర్ అనుమాల ప్రభాకర్ రెడ్డిపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రిటైర్డ్ ఎంఈఓలు,రత్నమ్మ మేడం కుటుంబ సభ్యులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,పిల్లలు పాల్గొన్నారు.

ఆత్మకూరు బిసి జిహెచ్ విద్యార్థినికి 586 మార్కులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆత్మకూరులోనిబీసీగర్ల్స్ హాస్టల్ విద్యార్థిని షేక్ హాలీమా సదియా పదో తరగతిలో 586 మార్కులు సాధించి జిల్లాలోని బిసి వసతి గృహాలు వ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచినట్టు బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై వెంక టయ్య తెలిపారు.జిల్లాలో63 బీసీ సంక్షేమ వసతి గృహాలు ఉండగా ఇందులో 54 వసతి గృహాల్లో పదో తరగతి విద్యార్థులు మొత్తం 631 మంది విద్యార్థిని విద్యార్థులు10వ తరగతి పరీక్షలు హాజరుకాగా 547 మంది విద్యార్థులుఉత్తీర్ణత సాధించి 84.86 శాతం ఫలితాలు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.17 వసతి గృహాలు వందశాతం ఫలితాలు సాధిం చాయని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ వసతి గృహాల్లో ఆత్మకూరు బీసీ బాలికల వసతి గృహ విద్యార్థిని 586 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన హలీమా సదియాను ఈ సందర్భంగా డి.బి.సి. డబ్ల్యూ.ఓ. వై.వెంకటయ్య అభినందించారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు విశేషంగా కృషి చేసిన సహాయ సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, వసతి గృహ సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

అట్టహాసంగా కాకర్ల సురేష్ నామినేషన్

చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్

విశాలాంధ్ర-ఉదయగిరి : వింజమూరు మండలంలోని బొమ్మల చెరువు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి ఎన్ డి ఏ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఉదయగిరి వరకు ప్రచార రథంపై అభిమానులకు అభివాదం చేస్తూ సోమవారం స్థానిక ఏ బీ ఎం సభ ప్రాంగణానికి చేరుకున్నారు అనంతరం జన సందోహం తో కలిసి ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని 12 గంటల 15 నిమిషాలకు ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను కాకర్ల సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన సమూహాన్ని చూసిన తరువాత 50,000 మెజారిటీతో ఉదయగిరి దుర్గం పై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. విజన్ ఉన్న నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని తెలిపారు. నియోజకవర్గాన్ని దిశ దశ మార్చడంతో పాటు ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా చేస్తానని హామీ ఇచ్చారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా నేను ఎమ్మెల్యేగా గెలిస్తేనే అనుకున్న పనులన్నీ సాధ్యమవుతాయని ఇప్పటివరకు ఎంతోమందిని గెలిపించారని ఒక అవకాశం ఇచ్చి ఆదరించాలని ఆయన కోరారు. ఎర్రటి ఎండనచైతం లెక్కచేయక ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన అవ్వ తాతలకు అక్క చెల్లెమ్మలకు అన్నదమ్ములకు ఆత్మీయులకు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల్ బాబు యాదవ్ నియోజకవర్గ పరిశీలికలు వేనాటి సతీష్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శాంతకుమారి బిజెపి ఇంచార్జ్ కదిరి రంగారావు జనసేన ఇన్చార్జి కొట్టే వెంకటేశ్వర్లు కాకర్ల సునీల్ కాకర్ల వెంకట్ కాకర్ల ప్రవీణ కాకర్ల సురేఖ 8 మండలాల తెలుగుదేశం బిజెపి జనసేన కన్వీనర్లు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

అగ్ని ప్రమాదలపై అప్రమత్తంగా ఉండాలి.-జిజే రావు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అగ్ని ప్రమాదాలపైప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జీజరావు పేర్కొన్నారు. అదానికృష్ణపట్నంపోర్ట్‌లో సోమవారం సాయంత్రం అగ్నిమాపక వారోత్సవాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండటంవలనప్రమాదాలనునివారించవచ్చని తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా అగ్నిమాపక సిబ్బందిపలువిన్యాసాలనుప్రదర్శించింది అగ్ని ప్రమాదం నివారణ ఎలా ఎదుర్కొనాలి వంటి వాటినిప్రదర్శన ద్వారా ఉద్యోగులుకార్మికులకువివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమేష్ అభయంకర్ సిఓఓ రాజన్ బాబు సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్ ,ఫైర్ సేఫ్టీ హెడ్ జిరాజేంద్రనాథ్ ,వివిధ విభాగాలు హెచ్వోడీలు పాల్గొన్నారు.

నాగేశ్వరరావు సమక్షంలో చేరికలు

విశాలాంధ్ర -ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు ఇంటూరి నాగేశ్వరరావు పర్యటన జనజాతరను తలపించింది. ఉలవపాడుతో పాటు మండలంలోని కొన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు, స్వాగతం పలికారు స్థానిక పార్టీ కార్యాలయం దగ్గర జరిగిన కార్యక్రమంలో ఉలవపాడు, మన్నేటికోట, రామాయపట్నం, కరేడు పంచాయతీల నుంచి పలు వర్గాలకు చెందిన ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ముఖ్యంగా ఉలవపాడు గ్రామానికి చెందిన షేక్ జిలాని, ఎస్‌ఎం బాషా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు పార్టీలో చేరాయి. మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అధ్యక్షుడు రమేష్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ కరీం, అబ్దుల్ కరీం బాబు తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంపురంలో పూజితమ్మ ప్రచారం

విశాలాంధ్ర -మనుబోలు : వచ్చే 20 24 సార్వత్రిక ఎన్నికల్లో మా డాడీసర్వేపల్లి వైకాపా అభ్యర్థి రాష్ట్ర వ్యవసాయ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలనిగోవర్ధన్ రెడ్డి పుత్రిక పూజిత ఓటర్లను అభ్యర్థిం చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పూజి తమ్మ మూడవరోజు కోదండరాంపురంలో ఆదివారం ప్రతి గడపకు వెళ్లి కరపత్రం ఇచ్చి తన తండ్రిని గెలిపించాలని ఓటర్లను కలుసుకొని విజ్ఞప్తి చేశారు.. గ్రామంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసిన తన తండ్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని గెలిపిస్తే మళ్లీ ఐదు సంవత్సరాలు మీకు సేవ చేస్తాడని ఆమె తెలిపారు. వైకాపా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్ రెడ్డి. ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి నెట్ కేఫ్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్ ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరమ్మ సమక్షంలో ఆమె ప్రచారం చేశారు. పార్టీ నాయకులు ఎంపీపీ గుండాల వజ్రమ్మ సర్పంచ్ కంచి పద్మమ్మ. సూరపనేని కిషోర్ నాయుడు. దువ్వూరు సుధాకర్ రెడ్డి కోసూరు కోటేశ్వర్ గౌడ్ ఉచ్చూరు కమలాకర్ రెడ్డి దాసరి ప్రభాకర్ వై కాపా అధికార ప్రతినిధి దాసరి మహేంద్ర వర్మ. కుడుమల వెంకటరమణయ్య గౌడ్ తుపాకుల గిరి తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాలలో 87%శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర -మర్రిపాడు : మండలంలోని 12 ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షకు హాజరైన 374 మంది విద్యార్థులకు గాను 326 మంది ఉత్తీరెనారు. 87 శాతం ఉత్తీర్ణత లభించింది. బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో14 మందికి గాను 14 మంది ఉత్తీర్ణులై నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది. చుంచులూరు ఉన్నత పాఠశాలలో 31 మందికి గాను 25 మంది, కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాలలో 18 మంది గాను 16 మంది, మర్రిపాడు ఉన్నత పాఠశాలలో 62 మందికి గాను 48 మంది,చిలకపాడు ఉన్నత పాఠశాలలో 15 మంది గాను 14 మంది,పొంగూరు ఉన్నత పాఠశాలలో 15 మంది గాను 14 మంది,పోలిరెడ్డి పల్లి ఉన్నత పాఠశాలలో 34 మందికి గాని 28 మంది, టీ.ఎన్.పేట ఉన్నత పాఠశాలలో 25 మందికి గాను 22 మంది,నందవరం ఉన్నత పాఠశాలలో 30 మందికి గాను 28 మంది, కంపసముద్రం ఉన్నత పాఠశాలలో 19 మంది గాను 13 మంది,కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 39 మంది గాను 36 మంది,ఏపీ మోడల్ స్కూల్ నందవరం నందు 72 మంది గాను 68 మంది ఉత్తరలైనారు.ఏపీ మోడల్ స్కూల్,నందవరం కు చెందిన మనోజ్ 577 మార్కులతో మండలంలో మొదటి స్థానం సాధించాడు. పొలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన చందన 566 మార్కులతో ద్వితీయ స్థానం, నందవరం ఉన్నత పాఠశాలకు చెందిన తస్లీమా కౌసర్ 564 మార్కులతో తృతీయ స్థానం,ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన వెంకట ముఖేష్ 563 మార్కులతో నాలుగో స్థానం,చుంచులూరు ఉన్నత పాఠశాల చెందిన జ్ఞాపిక 561 మార్కులతో ఐదవ స్థానం సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓలు నజీర్ భాష, ధనలక్ష్మి,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అభినందించారు.

పుడమిని కాపాడుకుంటేనే మనకు మనుగడ : కె.మాధవి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గాంధీనగర్,మహిళాప్రాంగణంలో సోమవారం, ప్రపంచ ధరిత్రి దినోత్సవం "వరల్డ్ ఎర్త్ డే" సందర్భంగా రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళప్రాంగణం మేనేజర్ కె.మాధవి పాల్గొని,మొక్కలు నాటి మాట్లాడుతూ, నేడు పుడమిని కాపాడుకుంటేనే మానవ మనుగడ సాగుతుందని, భూమి మానవులకే కాదు లక్షలాది జంతువులకు, మొక్కలకు నిలయమని, కానీ మానవులు తమ అవసరాలను తీర్చుకోవడానికి భూమికి అనేక రకాల హాని కలిగిస్తున్నారని, దీనివల్ల వాతావరణంలో మార్పులు, కాలుష్యం, వరదలు, గ్లోబల్ వార్మింగ్ వంటి అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఇప్పటికైనా ఈ సమస్యలు పట్టించుకోకపోతే రాబోవు తరాలకు అనేక ప్రమాదాలకు కారణం కావచ్చని, భూమి, పకృతి ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22 న ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరుపుకుంటారని, ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని ఒక థీమ్ తో జరుపుకుంటారని, 2024 లో "ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్" అనేది సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని అంతం చేయడం, దాని ప్రత్యామ్నాయం కోసం అన్వేషణ దృష్టి పెట్టడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా,నవ్యాంధ్రరచయితల సంఘం కార్యదర్శి రాఘవేంద్ర శేఖర్, వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జె.వసుంధర, పి.హెచ్.పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్లశేషయ్య,దేవరకొండశ్రీనివాసులు, మహిళా ప్రాంగణం సిబ్బంది పాల్గొన్నారు.